प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

आज़ादी का अमृत महोत्सव

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

18/09/2023

# ది మెహ్సానా సహకార బ్యాంకు లిమిటెడ్ మెహ్సానా గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్థిక పెనాల్టీ విధింపు.

పట్టణ సహకార బ్యాంకుల లో తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను, డైరెక్టర్లు హామీదారులుగా/ష్యూరిటీదారులుగా వున్నప్పుడుడైరెక్టర్ల , బంధువులకు లాభాపేక్ష వున్నసంస్థలకు రుణాలు ఇచ్చేటప్పుడుభారతీయ రిజర్వు బ్యాంకు చే జారి చేయబడిననిబంధనలను ఉల్లంఘించి నందులకు, పట్టణ సహకార బ్యాంకులు తమ డిపాజిట్లను ఇతర బ్యాంకులలో పెట్టేటప్పుడు పాటించవలసిన నిబంధనలను ఉల్లంఘించి నందులకు భారతీయ రిజర్వు బ్యాంకు, తమ ఉత్తర్వు తేది 22/08/2023 ద్వారారు.3.50 లక్షల (అక్షరాల మూడు లక్షల ఏభై వేల రూపాయలు మాత్రమే)జరిమానా విధించినది.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.

చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదీవీల ప్రామాణికతకు సంబంధించినది కాదు.

## నేపధ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట బహిర్గతమైన అంశాలు(i) బ్యాంకు కు చెందిన ఒక డైరెక్టరు యొక్క బంధువు హామీదారుడుగా బ్యాంకు రుణాలు మంజూరు చేసింది (ii) అంతర బ్యాంకుల కౌంటర్ పార్టీ బహిర్గత పరిధిని ఉల్లంఘించింది.

తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను భారతీయ రిజర్వు బ్యాంక్ నిబంధనలను ఉల్లంఘించినందులకు కు గాను వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రిక ప్రకటన 2023-2024/941**